ఆదిలాబాద్ వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
సోమవారం 27, మార్చి 2023 8 పేజీలు

## ప్రజల శాంతిభద్రతల కోసమే పోలీసుల కార్డెన్ సెర్చ్



2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 32
సహర్
ఉ॥ 04 : 50



# నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలి



వివరాలు 2 లో..

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

వాంకిడి,ప్రభాతవార్త : నిర్ధేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని సాలెగూడ గ్రామపంచాయతీ పరిధిలో భాగ్యనగర్ కాలనీలో 5 లక్షలు రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులను, వాంకిడి మండలం తేజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఘాట్ జనగాంలో 5 లక్షల మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిర్ధేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం కేటాయించిన పనులు మార్చి చివరి నాటికల్లా పూర్తి చేయాలని అన్నారు.

# ప్రశ్నించే గొంతును నులుముతున్న బిజేపి ప్రభుత్వం



2 లో..

-ప్రజాస్వామ్య పరిరక్షణకు కంకణ బద్దులం కావాలి
-రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ సత్యాగ్రహ దీక్ష
...భట్టి విక్రమార్క

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త
రాహుల్ గాంధీ పై పార్లమెంట్‌లో అనర్హతవేటు వేయడాన్ని నిరసిస్తూ ఆసిఫాబాద్ మండలం బూరిగూడ గ్రామంలోని పాదయాత్ర క్యాంపు వద్ద సీఎల్పీ నేత సంకల్ప దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మగాంధీ, స్వర్గీయ ఇందిరాగాంధీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

# భారాస కర్ణాటకలో పోటీ చేయగలదా

- భాజాపా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ సూటి ప్రశ్న



2 లో..

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

2 లో..

-ఆపద సమయంలో 100కు డయల్ చేయండి
-అనుమానాస్పదంగా కొత్తవారు కనిపిస్తే సమాచారం ఇవ్వండి
-ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత
ఏసిపి సదయ్య



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త
రామగుండం పోలీస్ కమిషనరేట్, మంచిర్యాల జిల్లా తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లగురిజాల గ్రామంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి సదయ్య పర్యవేక్షణలో బెల్లంపల్లి రూరల్ సిఐ రాజ్‌కుమార్, ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది మొత్తం 40మందితో ఆకస్మికంగా కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. వాహన పత్రాలు సరిగా లేని వాహనాలు సీజ్ చేసి తగు సూచనలు చేయడం జరిగింది.

# జిల్లాకే వన్నెతెచ్చిన ఆణిముత్యాలు

2 లో..

-మొదటి ప్రయత్నంలోనే సివిల్ జడ్జిలుగా నియామకం
-తల్లిదండ్రుల ఆశలను, ఆశయాలను నెరవేర్చిన ఘనులు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త
చిన్నప్పటి నుండి తల్లిదండ్రుల కష్టాలను చూస్తూ పెరిగిన ఈ విద్యార్థులు ఈ విధంగా తల్లిదండ్రుల రుణాన్ని తీర్చుకున్నారు.



సాయి శివ



ప్రీతి

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజి తరువాయి :** ఆపద సవఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ నేరాల నిర్మూన కొరకే కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటి కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని, నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు, నేరాల నియంత్రణ సిసి కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్స్ రెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూ రెన్స్ వర్తించదు, ఇన్సు రెన్స్ గడువు ముగియాక ముందే దానిని రెనివల్ చేపించు కోవాలని సూచించారు .ప్రజలు, మహిళలు ఆపద సమయంలో స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తాత్కాలిక ఆనందాల కొసం భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడు అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటి కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.మీ గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడుతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.



..సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దు అని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపిలను పిన్ నెంబర్లను చెప్పకూడదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లయితే వెంటనే 1930 లేదా డయాల్100కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.యువకులకు వాలిబాల్ క్రికెట్ కిట్లను బెల్లంపల్లి ఏసిపి సదయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ రాజ్ కుమార్గౌడ్, బెల్లంపల్లి టౌన్ ఎస్ఐ శంకరయ్య, తాళ్లగురిజాల ఎస్ఐ రాజశేఖర్, బెల్లంపల్లి టౌన్ ఎస్ సంతోష్, నెన్నెల ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారాస కర్ణాటకలో పోటీ చేయగలదా

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



**మొదటిపేజి తరువాయి** :ఎన్నికలు ఎప్పుడు వస్తా యో తెలియని మహా రాష్ట్రలో పోటీచేసే బదులు రేపో మాపో ఎన్నికల నోటి ఫికేషన్ వచ్చే కర్ణాటకలో మీ పార్టీ పోటీచేస్తుందా అని భాజాపా ఎమ్మెల్యే రఘు నందన్రావు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్కు సూటిగా ప్రశ్నించారు. ఆదివారం రోజు మండలంలోని అడెల్లి పోచమ్మ ఆలయాన్ని ఆయనతోపాటు పలువురు భాజాపా నాయకులతో కలిసి సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. టీఆర్ఎస్ను బీఆర్ఎగా మారిస్తే మీది, జాతీయ పార్టీ అయితే స్థానిక సంస్థల్లో పోటీచేయడం ఎందుకు మీకు ఢిల్లీపై కన్ను ఉంది కదా అయితే కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పోటీచేస్తారా, కాంగ్రెస్ జెడీఎస్తో కలిసి పోటీ చేస్తారా లేదా మీది జాతీయ పార్టీగా అవతరించింది కదా ఒంటరిగా పోటీచేస్తారా ముందుచెప్పాలని ఎద్దేవచేశారు. కర్ణాటక రాష్ట్రాన్ని వదిలేసి మహారాష్ట్రలో మీటింగ్ పెట్టడమేంటని పరోక్షంగా కాంగ్రెస్తో పొత్తు కుదుర్చుకున్నారా అని అన్నారు. మహారాష్ట్రలో పోటీ పోటీచేయడాన్ని భాజాపా స్వాగతిస్తుందని, అలాగే కర్ణాటకలో కఊడా పోటీచేయాలని అంతేకాకుండా దేశంలో అన్ని రాష్ట్రాల్లో పోటీచేయాలని కోరుకున్నారు. అప్పుడే ప్రజలకు మీరెంటో, మేమేంటో తేల్చుకోగలుగుతారని తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షులు కరిపె విలాస్, మండల ఇంచార్జి రాచకొండ సాగర్, మండల ప్రధాన కార్యదర్శులు జికె చాణక్య, తేజు నాయక్,స్టేట్ బీజేవైఎం స్టడీ సర్కిల్ కన్వీనర్ కుమ్మరి వెంకటేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు అఖిల్గౌడ్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు గుంటుకు నవీన్, గొడిసెల శేఖర్గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వెలిశాలి తిరుమల చారి, జీవన్, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజల శాంతిభద్రతల కోసమే
# పోలీసుల కార్డెన్ సెర్చ్

*లోకేశ్వరం, ప్రభాతవార్త :*

**మొదటిపేజి తరువాయి** :లోకేశ్వరం మండలంలోని సాద్గాం గ్రామంలో పోలీసులు ఆదివారం కార్టెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ సుభాష్ భైంసా ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా 69 మోటారుసైకిల్స్, 5 ఆటోలు, 2 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ముధోల్ సీఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వాహనాలకు సంబంధించిన పత్రాలను తమవెంట ఉంచుకోవాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటుబెల్టు తప్పకుండా ధరించాలన్నారు. రోడ్డు నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సీఐ వినోద్కుమార్, లోకేశ్వరం ఎస్సై సాయికుమార్, ముధోల్ ఎస్సై తిరుపతి, తానూర్ ఎస్సై విక్రమ్, సర్కిల్ సిబ్బంది బెటాలియన్ సిబ్బంది , స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నిర్ధేశించిన సమయంలో పనులు
# పూర్తి చేయాలి

**మొదటిపేజి తరువాయి** :పనులపై ఎప్పటికప్పుడు పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈలు శివ, రామ్ కిరణ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతును నులుముతున్న
# బిజేపి ప్రభుత్వం

**మొదటిపేజి తరువాయి** :ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన సంకల్ప దీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చాయి. భట్టి మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించి రాహుల్ గాంధీని జైలు పాలు చేయాలని బిజేపి ప్రభుత్వం చేస్తున్న కుట్రను నిరసిస్తూ సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. భారతదేశ ప్రజాస్వామ్యం ప్రమాదకర స్థితిలో ఉందని, అధాని, లలిత మోడి, నీరవ్ మోడీలు ఈ దేశ సంపదను దోపిడి చేస్తుంటే సహకరిస్తున్న మోడీ సర్కారును ప్రశ్నిస్తే, రాహుల్ గాంధీ గొంతు నులిమేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమే అనర్హత వేటు అని ఆయన అన్నారు. బిజేపి పాలిత ప్రాంతమైన సూరత్లో రాహుల్ గాంధీపై అక్రమంగా కేసు పెట్టి శిక్ష పడేలా చేసి పార్లమెంట్ నుంచి అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. ఈ దేశ సంపద అయిన ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, బొగుగన గనులు, ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని గ్రూపులకు ధారా దత్తం చేస్తున్న మోడి విధానం కరెక్ట్ కాదని ప్రశ్నించడం రాహుల్ గాంధీ చేసిన నేరమా అని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యన్ని కాపాడాలని ఈ దేశంలో ఉన్న సంపద దేశ ప్రజలకే చెందాలని, పాదయాత్ర చేసిన రాహుల్ వచ్చే ఎన్నికల్లో ప్రధాని అవుతాడమో అన్న భయంతో మోడి, అమిత్షాలు కుట్రపన్ని ఇలా ఇరికించారని భట్టి విక్రమార్క అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ



యొక్క సంకల్ప దీక్షలను నిర్వహించడం జరిగింది. సంకల్ప దీక్షలో ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, మంచిర్యాల డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ, పిసిసి జనరలన సెక్రటరీ సరస్వతి, ఆసిఫాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెసన అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకే వన్నెతెచ్చిన ఆణిముత్యాలు

**మొదటిపేజి తరువాయి :**



వారి కష్టానికి ప్రతిఫలాన్ని అందించారు. ప్రణాళిక బద్దంగా చదివి విజయం సాధించి, జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికయ్యారు. వివరాల్లోకి వెళితె మందమర్రికి చెందిన దామెర్ల సిద్దయ్య-రమ దంపతుల కూతురు ప్రీతి హైస్కూలన విద్యాభ్యాసమంత లిటిల్ ఫ్లవర్ స్కూల్లో సాగింది. ఇంటర్మిడియాట్లో ఆదిలాబాద్ జిల్లాలోనే అత్యత్తమ మార్కులతో మొదటి ర్యాంకును సాధించింది. చదువులో ఎప్పుడు



ప్రతిభను కనబరుస్తూ తల్లి దండ్రుల ప్రొద్భలంతో ఎల్ఎల్బి లా డిగ్రీని కేశవ మెమోరియల్ హైదరాబాద్లో ఎల్ఎల్ఎంనే దేశం లోనే ప్రతిష్టాత్మకమైన నల్సార్ యూనివర్సిటిలో పూర్తిచేసుకుని, గత సంవత్సరం మేలో సివిల్ జడ్జి పరీక్షలు రాయడం జరిగింది. ఇటీవల వెలువడిన ఫలితాల్లో జూనియర్ సివిల్ జడ్జగా విజయం సాధించి, సివిల్ జడ్జిగా ఎంపికైంది.నస్పూర్కు చెందిన ఈసంపల్లి శంకర్-విజయ దంపతుల కుమారుడు సాయి శివ వీరిది మధ్యతరగతి కుటుంబం శంకర్ ఈనాడు దినపత్రిక ఏజెంట్గా పనిచేస్తున్నారు. చిన్నప్పటినుండి తండ్రి కష్టాన్ని చూస్తూ పెరిగిన శివ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని కష్టించి ఈ విజయాన్ని సాధించాడు. చిన్నతనం నుండే సాయి శివ చదువులో ముందుడేవాడని, హైదరాబాద్లోని మహాత్మగాంధీ న్యాయ కళాశాలలో ఎల్ఎల్బి పూర్తి చేశాడు. హైదరాబాద్ హైకోర్టులో న్యావాదిగా ప్రాక్టిస్ చేస్తునే ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాలలో ఎల్ఎల్ఎం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మే నెలలో జరిగిన జూనియర్ సివిలన జడ్జి పరీక్షలు రాశాడు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో విజయం సాధించి సివిల్ జడ్జగా ఎంపిక అయ్యాడు. కోల్బెల్ట్ ప్రాంతానికి చెందిన వీరు జిల్లాకే తలమానికంగా నిలిచారు. యువతకు ఆదర్శమయ్యారు. వీరి ఇరువురి పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులుగా, ఆదర్శవంతంగా ఉండాలని, సామాన్యులకు, సమాజానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. వారు విద్యను అభ్యసించి పాఠశాలల యాజమాన్యాలు, కళాశాల యాజమాన్యాలు అభినందించారు.

## అంగరంగ వైభవంగా హరిహర
# దేవస్థాన 15వ వార్షికోత్సవం

**- దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు**

**- ఆలయానికి ఎమ్మెల్యే రేఖానాయక్ రూ.పది లక్షల మంజూరు**

*పెంబి, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని హరిహర దేవస్థాన 15వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటి ఆధ్వర్యంలో 3 రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈనెల 24న ఉత్సవాలు మొదలవగా ఆదివారం హరిహరుల కళ్యాణోత్సవాన్ని వేద మంత్రాలతో కన్నుల పండువగా జరిపారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హరిహరుల అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ పాల్గొన్నారు.

**ఆలయ అభివృద్ధికి రూ.పది లక్షలు మంజూరుచేస్తానని హామీ :**

ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే రేఖానాయక్కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు హామీనిచ్చారు. ఈ ఉత్సవాల్లో ఎఎంసి చైర్మెన్ పుప్పాల లక్ష్మి శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేంధర్రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆర్గుల పూర్ణ చందర్ గౌడ్, ఉప సర్పంచ్ స్వప్నిల్, బీజెపి నిర్మల్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మల్లికార్జున్రెడ్డి, జడ్పిటిసి జానకీ రమేష్, బీజేపీ జిల్లా నాయకులు చైతన్య, మండల అధ్యక్షులు తులాల సదాశివ్, ఆలయ కమిటి సభ్యులు, మహిళలు, గ్రామస్థులు, యువకఉలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



# సక్ష్యం దివ్యాంగులకు ఆత్మస్థైర్యం పెంపొందిస్తుంది

**- దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*





సక్ష్యం(సమదృష్టి క్షేమతా వికాస్ ఏవం అనుసంధాన్ మండల్) ఆధ్వర్యంలో ఆదివారం రోజు జిల్లా సక్ష్యం కార్యాలయంలో దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేశాఆరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డివో జిల్లా అధికారిణి విజయలక్ష్మి హాజరయ్యారు. ముందుగా భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి ప్రత్యేక కృత్రిక కాలు(జైపూర్ పూట్) అందజేసి కార్యక్రమాన్ని సక్ష్యం చేపట్టడం అభినందనీయమన్నారు. దివ్యాంగులు ఎవరూకూడా దిగులుపడకుండా తమ స్వశక్తిని నమ్ముకుని అభివృద్ధి చేందేవిధంగా సబ్సీడీరుణాలు, శిక్షణ నైపుణ్యాలు పెంపొందించే ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం సక్ష్యం జిల్లా అధ్యక్షులు, కవి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఉప్పు కృష్ణంరాజు మాట్లాడుతూ సక్ష్యం దివ్యాంగులకు ఆత్మస్థైర్యం పెంపొందించే విధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిభిరంలో 30 మందికి పైగా దివ్యాంగులకు తమ శారీరక వైకల్యంకు సంబంధించిన కొలతలు తీసుకోవడం జరిగిందని, వీరందరికి నెల రోజుల్లో కృత్రిమ కాలు, కాలీపర్స్ ఉపకరణాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉప్పుకృష్ణంరాజు, పంచగుడి మహేష్, కత్రోజి అశోక్, వెంకటేష్, కృత్రిమ అవయవాల రూపకర్త శ్యామ్, జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన దివ్యాంగులు, వారి సహాయకులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి బుల్లెట్‌పై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

- సీఎం కేసీఆర్ సారధ్యంలో పురోగమిస్తున్న తెలంగాణ
- గడప గడపకు సంక్షేమ పథకాలు
- నిరంతరం విద్యుత్ సరఫరా, సాగునీటి ప్రాజెక్టులతో అన్నదాతల కష్టాలు తీరాయి
- పేదలకు కార్పోరేట్ స్థాయి విద్య, వైద్యం
- దళితుల అభ్యున్నతికి దళితబంధు
- అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్, దళితబంధు





*లక్ష్మణచాంద, ప్రభాతవార్త :*

బుల్లెట్ బండెక్కి వచ్చేత్తవా అంటూ లక్ష్మణచాంద మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఇంద్రకరణ్‌రఎడ్డి బుల్లెట్‌పై వచ్చి కార్యకర్తల్లో జోష్‌ను నింపారు. ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్రలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుతో తెలంగాణ సమగ్రాభివృద్ధి దిశలో పనిచేస్తుందన్నారు. రైతుల కరఎంటు కష్టాలు తీరాయి. సాగునీటి ప్రాజెక్టులు, నిరంతర కరెంటు సరఫరాతో రైతులకు కరెంటు, సాగునీటి కష్టాలు తీరాయన్నారు. రైతులు ఆర్థికంగా వృద్ది చెదాలని అన్నదాతల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతు భీమా, పండించిన పంటకు గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి ధాన్యపు గింజలను కొంటున్నా మన్నారు. వృద్దులు, వికలాంగులు , ఒంటరి మహిళల, ఇలా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆసరా పింఛన్లు పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. విద్యా, ఆరోగ్యంలో గణనీయంగా అభివృద్ది సాధించామని, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, హాస్టల్ విద్యార్థులకుసన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి అన్నారు. రైతన్నకు బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. పంట నష్టంపై బీజేపీ రాజకీయం చేస్తుందని, పంటనష్టానికి రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంపైసా కఊడా ఇవ్వకుండా తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తున్న కేంద్రం తెలంగాణపై ఆది నుంచి కక్ష సాధింపుకు పాల్పడుతుందన్నారు. ప్రతిపక్షాలపై ఈడి, సిబిఐ, ఐటి దాడులు చేయిస్తుందన్నారు. పేపర్ లీకేజీతో సీఎం కేసీఆర్‌పై బీజేపీ, కాంగ్రెస్ నిరాధరణ ఆరోపణలు చేస్తుందన్నారు. ఆధారాలు ఉంటే బయటపెట్టి షీటుకు ఆధారాలు సమర్పించాలని, లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, ఎంపిపి అడ్వాల పద్మ రమేష్, పలువురు మాట్లాడుతూ అభివృద్దిని చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అబద్దపు ప్రచారం చేస్తున్నారని, వారిపై ఘాటుగా దేశంలో ఎక్కడాలేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టీఆర్ఎస్ పార్టీపై, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇకనైనా అభివృద్ధి పనులు చూసి ఊరుకోవాలని లేదంటే కంటి వెలుగు కార్యక్రమంలోనే ఉచిత కంటి అద్దాలు తీసుకుని అభివృద్ధి పనులను చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్ల వెంకట్‌రాంరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటి చైర్మెన్‌లు చిలుక రమణ, మండల ఇంచార్జి అల్లోల సురేంధర్‌రెడ్డి, ఎంపిపి అడ్వాల పదర్మ రమేష్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు అల్లోల గౌతంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిలో స్నానానికి వెళ్లి యువకుడి మృతి

*లక్ష్మణచాంద, ప్రభాతవార్త :*

మండలంలోని పార్‌పెల్లి గ్రామానికి చెందిన సంగ భీమేష్(22) అనే యువకుడు ఆదివారం గోదావరి నదిలో స్నానానికి వెళ్లి మృతిచెందాడు. స్థానిక ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు ఉదయం తన పంట చేనులో పురుగుల మందు పిచికారీ చేసిన అనంతరం గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 15మంది ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్ల అందజేత

*మిర్యాలగూడ క్రైం, మార్చి 26 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త శ్రీరిషిక ఫర్నిచర్ ఇండస్ట్రీ ఫ్యాక్టరీ బెటలెట్ యాజమాని సాధినేని పుల్లారావు సామాజిక సేవకుడని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ అరగ్గనైజర్ హ్యూమన్ రైట్స్ డిఫెంబర్ హామీద్ షేక్ అన్నారు. అదివారం పుల్లారావు 15మంది ముస్లీం కుటుంబాలకు రంజాన్ కీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచార్య చిరంజీవి, ముకేష్‌చౌదరి, జానీపాషా, సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.





## బాసర అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ

*ముధోల్, ప్రభాతవార్త :*



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవుదినం కావడంతో, పంచమి ముహూర్త ఉండడంతో ఉదయం నుంచే భక్తులు పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు దగ్గరలో ఉండడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల దృష్టా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కిక్‌బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన మంత్రి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ పోటీలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కిక్ బాక్సింగ్ ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని, రోజు బాక్సింగ్ ట్రైనింగ్ చేయడం ద్వారా శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.

## ఓవైపు వైద్యుడిగా, మరోవైపు చిత్రకారుడిగా

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



అతను ఒక వైద్యుడు, నాడిపట్టి రోగికి చికిత్స అందించగలరు. అదే చేతితో కుంచె పట్టుకుని బొమ్మకు ప్రాణం పోయగలరు. కర్నూలుకు చెందిన మనోజ్ భరత్ నిర్మల్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో న్యూరాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. బొమ్మలు గీయాలన్న ఆసక్తితో కోవిడ్ సమయంలో సొంతంగా బొమ్మలు వేయడం నేర్చుకున్నారు. కొత్తదనం చూపేలా బొమ్మలు చేత్తో గీసినవా లేక ముద్రించినవా అనేలా చూపరులను ఆకట్టుకున్నాయి.

# రసకందాయంగా మారిన ఖానాపూర్ రాజకీయం

జన్నారం, ప్రభాతవార్త

ఖానాపూర్ నియోజకవర్గ రాజకీయం రసకందాయకంగా మారింది. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే రేఖానాయక్ హ్యాట్రిక్ కొట్టేందుకు ప్రయత్నాలు చేస్తుండగా సొంత పార్టీలోని ఇంటిపోరు మొదలైనట్లుగా కనిపిస్తుంది. ఖానిపూర్ నియోజకవర్గం ఎస్టీ రిజర్వుడు కావడంతో ఈసారి స్థానికుడు యువ నాయకులు బాదవత్ పూర్ణచందర్ నాయక్ టికెట్ రేసులో ఉన్నట్లు వచ్చిన వార్తల నుండి అసలు పరీక్ష మొదలైంది, పూర్ణచందర్ నాయక్ జన్నారం మండల వాస్తవ్యుడు కావడం ఆయన తండ్రి ఉట్నూర్‌లో ఉపాధ్యయులుగా పనిచేయడంతో స్థానింగా బలమైన పరిచయాలు కలిగి ఉండటం అన్నిటికి మించి అధిష్టాన దృష్టిలో మంచి పేరు కలిగి ఉందని జన్నారం మండల ప్రజలు అనుకుంటున్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఆయన తిరుగుతూ నేనున్నాను అనే భరోసా కల్పిస్తూ ప్రజలకు ముఖ్యంగా వైద్యం, విద్య, మిగతా అన్ని వ్యవహారాలలో వారితో మమకమై సుమారుగా గత రెండున్నర సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావిస్తూ ప్రజల్లో చాప కింద నీరులా చేరడంతో పూర్ణా నాయక్‌కు పార్టీ టికెట్ వచ్చేలా ఉందని ఆయన అనుచరులు చెప్పున్నారు. ముఖ్యంగా నియోజకవర్గేతర నాయకులు గత కొన్ని దశాబ్దాలుగా నియోజకవర్గంలో ఆస్తులు పెంచుకోవటం, నియోజక అభివృద్ధి ఆదమరిచి సొంత టాభాల కోసం మాత్రమే పనిచేయడం అన్నది ప్రాథమిక అంశంగా మారనుందని ఈసారి అలాకాకుండా మార్పు రావడం ఖాయం అని పూర్ణచందర్ నాయక్ అభినందనలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్లు లేక ఎదగలేకపోతున్నారు

-బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం

ఉమ్మడి జిల్లా కో కన్వీనరన కడార్ల నర్సయ్య

జన్నారం, ప్రభాతవార్త



చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్లు లేక అన్ని విధాలుగా ఎదగలేకపోతున్నారని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య అన్నారు. శనివారం రోజున జన్నారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య మాట్లాడుతూ జనాభా ప్రతిపధికన బిసిలకు చట్టసభలైన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని అఖిల భారత బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్‌కృష్ణయ్య ఏప్రిల్ 3వ తేదీన ఢిల్లీలో పార్లమెంట్ వద్ద నిర్వహిస్తున్న ప్రదర్శనకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా బిసిలు ఉద్యమించాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో జిల్లా కేంద్రాలలో ధర్నా రాస్తారోకో ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75సం॥లు గడిచిన చట్టసభలలో బీసీల రిజరేషన్లు లేక రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా అన్ని విధాలుగా బీసీ కులాల వారు ఎదగలేకపోతున్నారని ఆవుదన వ్యక్తం చేశారు. రిజర్వేజన్లు కల్పించి కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు 3వ తేదీన జరిగే ప్రదర్శనను విజయవంతం చేయటానికి మన ప్రాంతాల్లో కూడా ప్రతి మండలంలో ఏదో ఒక కార్యక్రమం చేపట్టి మన బీసీల సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కోడూరి చంద్రయ్య, మామిడి విజయ్, రాము, సత్యం, మహేష్, బిమన్న గౌడ్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య అధ్యక్షతన కాసిపేట మండలం యాపగ్రామంలో కాసిపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల పార్టీ ఇంచార్జ్ నారాదాసు లక్ష్మణ్, ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ విచ్చేసి అనంతరం పార్టీలో చేరిన కాసిపేట మండలానికి చెందిన 30మంది కాంగ్రెస్, బిజేపి పార్టీల నాయకులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రవీణ్, ఎంపీపీ లక్ష్మీ, వైస్ ఎంపీపీ విక్రమ్, జెడ్పీటిసి చంద్రయ్య, ఎంపీటిసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు ఆధర్శం ధర్మభిక్షం

*చండూరు/గట్టుపల్,26మార్చి,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండల కేంద్రంలో కామ్రేడ్ బొమ్మగారి ధర్మభిక్షం 12వ వర్థంతి గౌడ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దగోని రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్మభిక్షం చేసిన కృషి నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. రాజకీయాలకతీతంగా బడుగు బలహీన వర్గాల ప్రజలందరి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు మాదగాని సత్తయ్యగౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటి గౌడ్, బండారు శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దగోని నరేందర్‌గౌడ్,భీమగాని రవిగౌడ్, పెద్దగోని సత్తయ్య, పెద్దగోని దశరథ, బొల్లేపల్లి శివ, మాదగాని వంశి, బండారు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నుండి సిపిఎం పోటీ

-జన చైతన్య యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

*మిర్యాలగూడ క్రైం, మార్చి 26 ప్రభాతవార్త*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నుండి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాదం కొర్పొరేట్ల అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ సక్షేమం , ప్రజాస్వామ్యం, సమానత్వ కోసం చేపట్టిన జనచైతన్యయాత్ర అదివారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకుంది. మిర్యాలగూడ మండలం అలగడప టోల్ప్లాట్ వద్ద జన చైతన్యయాత్రకు శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. వందలాది వాహనాలతో అలగడప, అవంతీపురం, రాంనగర్ బంధం ఈదులగూడెం, హౌసింగ్‌బోర్డు రాజీవ్‌చౌక్ మీదుగా ఎన్‌టిఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో అయన మాట్లాడుతూ కులం మతం పేరుతో ప్రజల్లో విద్వేషాలు సృష్టించి సెంటిమెంట్లో అధికారం కోసం బిజెపి పాకులాడుతుందన్నారు. అలాంటి పార్టీలకు తెలంగాణ గడ్డపై స్థానం ఉండదని చెప్పారు. మోడి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండకట్టేందుకు సిపిఎం పార్టీ కృషి చేస్తుందన్నారు. బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీకి తాము మద్దతు ఇస్తున్నామన్నారు. బిజెపికి వ్యతిరేకంగా కలిసి వచ్చే పార్టీలతో కలుపుకొని భవిష్యత్‌లో బలమైన ఉద్యమాలు చేస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించడంలో కమ్యూనిస్టు పార్టీలు కీలకంగా వ్యవహరించారన్నారు. ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడికి వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సభలో అకిలభారత కిసాన్ జాతీయ ప్రధానకార్యదర్శి విజ్జుకృష్ణన్, జనయాత్ర బృందం పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి , జిల్లా నాయకులు తదితరులు

# టిఆర్ఎస్ పార్టీ మహిళ ఆత్మీయ సమ్మేళనం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జి నారదాసు లక్ష్మణ్ రావు ఆదేశాల మేరకు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో మహిళ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో కార్యచరణ, సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మహిళలకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పొడెటి శ్రీనివాస్ గైడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్లు చతరాజు రాజన్న, సురేష్ నాయక్, మెట్టు కళ్యాణి, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పుణ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



టిబిజికెఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు లక్ష్మీ రాజ్యం దంపతుల 56వ పెళ్లిరోజు సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూనియన్ నాయకులు కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జిఎం కమిటి మెంబర్ శంకర్ రావు, సూర్యనారాయణ, సెంట్రల్ కమిటీ మెంబర్స్ నీలం శ్రీనివాసన గౌడ్, మేకల రాజయ్య, ఈదు శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థల దినోత్సవం సందర్భంగా ఘనంగా కూచిపూడి నృత్య ప్రదర్శన

మంచిర్యాల, ప్రభాతవార్త



రంగస్థల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల గౌతమినగర్‌లో స్థానిక కోదండ రామాలయంలో రెండు రోజుల నుండి నాటక ప్రదర్శన కూచిపూడి నృత్య ప్రదర్శన అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ షిరిడి సాయి బాబా నాటకమండలి మంచిర్యాల సంస్థ ప్రధాన కార్యదర్శి మాలకొండయ్య నిర్వహించగా పాల్గొన్న నటా కళాకారులకు నృత్య కళాకారులకు 600మందికి వెలుగు ఫౌండేషన్ అధినేత మడుపు రాంప్రకాష్ సర్టిఫికేట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాకారులు తెలంగాణ రాష్ట్రం, ఆంధ్రరాష్ట్రం నుండి 600 మంది కళాకారులు వచ్చి కలలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బకెటన శ్రీనివాస్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆశఫౌండేషన్ కూచిపూడి జాతీయ నృత్య కళాకారుడు రాధాశ్యామ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత సంస్థ అధ్యక్షులు రాధా కిషన్, నృత్య కళా గురువులు తదితరులు పాల్గొన్నారు.

# మన సీఎం కేసిఆర్‌ను ప్రధానమంత్రి చెయ్యడమే మొదటి లక్ష్యం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సాధించుకున్న ఎన్నో







అభివృద్ధి కార్యక్రమాలు జరుపుకొని ఎంతో అభివృద్ధి బాటలో నడుస్తున్న మనతోపాటు ఇతర రాష్ట్రాలను కూడా కలుపుకోపోవాలని ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీ కేసిఆర్ స్థాపించారు.. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో రెండవ రోజు ఆత్మీయ సమ్మేళనం సభ ముఖ్య అతిథులుగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరయ్యారు. పలువురు మడల నాయకులు మాట్లాడుతూ ఆత్మీక సమ్మేళనం అంటే కార్యకర్తలు అందరికి ఒకే దగ్గరికి తీసుకొచ్చి వాళ్ల బాగోగులు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఉద్దేశం. మన మండలాన్ని మన నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యేకి ఎప్పుడు మన మండల కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు.రెండుసార్లు మన రాథోడ్ బాబురావు ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు మన కేసిఆర్ సీఎంగా ఉన్నారు ముచ్చటగా మూడో సారి మన ఎమ్మెల్యేని గెలిపించుకుని మంత్రిగా చూడాలని మన ముఖ్యమంత్రిని ప్రదానమంత్రిగా చూడాలంటే మనమందరం కలిసి ఉండి మన పార్టీని బలోపేతం చేసి మన రాష్ట్ర భ్రుత్వం ఏ అభివృద్ధి పథకాలు తీసుకొచ్చిందో ప్రతీ ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ సంక్షేమం ఇంటి తెలంగాణ, అభివృద్ధి అంటే తెలంగాణ , ప్రజలకు ఎన్నో వరాలు కురిపించి రాష్ట్ర ప్రజలను అన్ని విధాల ఆదుకుంటుంది. తెలంగాణ, ఇటువంటి తెలంగాణను మన రాష్ట్రంతో పాటు భారతదేశానికి కూడా ఏదో ఒకటి చేయాలా ప్రజలను కష్టాలలో నుండి కడతీర్చాలని ముఖ్య ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీని సీఎం కేసిఆర్ స్థాపించారని వారికి అండగా ప్రతీ ఒక్కరు నిలవాలని గర్వపడాలని అన్నారు.కాంగ్రెస్, బీజేపి మాటలు ఉత్తమాటలే చేతల్లో చేసేటివి కావు బీజేపి పార్టీలో ఉన్న ఎంపిలు మరోసారి గెలుస్తారో లేదో కూడా తెలియదు. మన ముఖ్యమంత్రి ఉంటేనే ఇంత అభివృద్ధి చెందుతున్నామంటే ప్రధాన మంత్రి కేసిఆర్ అయితే ఇంకెంతో అభివృద్ధి చెందుతామని మనం కేసిఆర్‌కి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోత్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, కన్వీనర్ తోట వెంకటేష్ ఉపాధ్యాక్షులు మగ్గిడి ప్రకాష్, ఝరిసొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సునితరెడ్డి, ఆశన్న, గంగాధర్, వెంకట్‌రెడ్డి, మల్లేష్ గడుగు పోచన్న, గజానంద్ రాంబాయి, పల్లవి దేవరావు, సత్యనారాయణ శాస్త్రీ, మహేష్, శ్రీకాంత్,రాజశేఖర్, ప్రఫుల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సేన రాష్ట్ర మహాసభలను జయంప్రదం చేయండి

- ఆదివాసి సేన రాష్ట్ర కమిటి పిలుపు
- ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్‌రావు మొకాశి

**ఇంద్రవెల్లి , ప్రభాతవార్త :**



ఏప్రిల్ 28,29వ తేదీలలో ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల పరిధిలో ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర తృతీయ మహాసభ లనూ విజయవంతం చేయాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు పిలుపు నిచ్చారు. ఆదివారం ఇంద్రవెల్లి అమరవీర స్థూపం వద్ద అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాసభల ప్రచారం కమిటి వారి యొక్క పర్యటననూ భద్రాచలం నుండి ప్రారంభించి, కాళేశ్వరం, కౌటాల, బెజ్జూర్, సిర్పూర్, ఆసిఫాఆద్ మీదుగా ఆదిలాబాద్ చేరుకున్నారని, ఆది వారం ఇంద్రవెల్లి నుండి ఉట్నూర్, నిర్మల్, మంచిర్యాల మీదుగా ములుగు, మేడారం, మహబూ బాబాద్, ఖమ్మం చేరుకుంటారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదివారం ప్రాంతాల్లో ఉన్న వనరుల పైన ఉన్న ప్రేమ, ఆదివాసుల పైన ఏమాత్రం లేదని, నేటికి అనేక గ్రామాలు, షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించకపోవడం వలన ఆదివాసులు పలు రకాలుగా తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వడం, ఉపాధి అవకాశాలను కోల్పోవడం జరుగుతుందని, ముఖ్యంగా ఆదివాసి సంక్షేమం, మౌళిక సదుపాయాల కల్పన కొరకు కేటాయిస్తున్న నిధులను సరైన విధంగా నియోగించడం లేదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న కనీసం వసతులు కల్పించడంలో పాలకులు విఫలం చెందారని, ఏజెన్సీ ప్రాంతాల్లో విపరీతమైన వలసలు పెరిగి, ఆదివాసి పైన దాడులు, అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నా వారిని నిలవరించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రేక్షక పాత్రి పోషిస్తున్నారని అన్నారు. ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్‌రావు మొకాశి, ఆదివాసి సేన రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొమురం అనిల్‌కుమార్, ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు రాయిసిడం జంగు పటేల్, ఉకే రవి, వజ్జ జ్యోతిబాసు, అధ్యక్షులు, మేస్రం సుదర్శన్, ఆదివాసి సేన ఇంద్రవెల్లి మండల కార్యదర్శి సెడ్మాకి కాశీరాం, తదితరులు పాల్గొన్నారు.

# కాగిత రహిత సేవలకు శ్రీకారం

**ప్రభాతవార్త-నల్లగొండ**



వ్యవసాయంలో అధిక ఉత్పత్తి సాధించాలంటే సరైన విత్తనాలు, పురుగు మందుల వినియోగమనేది కీలకం. అయితే ఇందులో అన్నదాతలు నాసిరకం విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేసి దిగుబడి రాక గతంలో ఆత్మహత్యలకు పాల్పడిన రోజులు న్నాయి. వీటిని నివారించడానికి ప్రభుత్వ ం తగు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా నాణ్యమైన వాటినే అన్నదాతలకు అమ్మేలా సదరు దుకాణదారులకు లైసెన్సులను జారీచేసి అమ్మకాలు జరిపేలా నిరంతరం నిఘా ఉంచుతుంది. ఇప్పటివరకు బాగానే ఉన్న ఇలాంటి లైసెన్సులు తీసుకోవడం, పునరుద్ధరణలో సదరు దుకాణదారులు చాలా అవస్థలు పడేవారు. గతంలో విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల అమ్మకాలు జరిపే వ్యాపారులు తప్పనిసరిగా ఆయా లైసెన్సుల కోసం మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో దరఖాస్తులు చేసుకుని సంబంధిత కాపీలతో వ్యవసాయాధికారుల వద్దకు వెళ్లేవారు. ఈపద్ధతి రోజులతో కూడకోవడంతో పాటు సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడేది. అయితే దీన్ని సులభతరం చేసేందుకు కొన్ని మార్పులు చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ దుకాణదారుడి సెల్‌ఫోన్ సంఖ్యతో నేరుగా ఆశాఖకు చెందిన ఫర్టిలైజర్ లైసెన్సు మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే ఇంటర్నెట్ పేజీలో లాగిన్ కావాలి. అక్కడే నూతనంగా, పునరుద్ధరణకు సంబంధించిన దరఖాస్తులను పూర్తిచేసి చలాను, ఇతర పత్రాలను అప్‌లోడ్ చేయగా పరిశీలన కోసం సంబంధిత వ్యవసాయశాఖ అధికారులకు వెళుతుంది. దరఖాస్తు పరిస్థితిని కూడా దుకాణదారుడు ఎప్పటికప్పుడు ఇంటర్నెట్‌లో లాగిన్ ద్వారా పరిశీలించుకోవచ్చు. పరిశీలన పూర్తయిన తర్వాత లైసెన్సు దుకాణదారుడు నేరుగా అతడి సెల్‌ఫోన్‌కు పిడిఎఫ్ వస్తుంది. ప్రస్తుతం విత్తనాలు, ఎరువుల లైసెన్సులను మాత్రమే అందుబాటులో ఉండగా మరికొన్ని రోజుల్లో పురుగుమందుల లైసెన్స్ కూడా ఈవిధంగానే అమలు చేయనున్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# సింగరేణిలో అవసరానికి తగ్గట్టు పొత్తులు

- -సింగరేణి బతకాలంటే ఏఐటియూసి గెలవాలి
- -పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- -రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**నస్పూర్, ప్రభాతవార్త**





సింగరేణిలో అవసరానికి తగ్గట్టు పొత్తులు ఉంటాయని సపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆదివారం నస్పూర్ కాలనీలోని న్యూకమ్యూనిటి హాల్‌లో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనరల్ బాడి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, సింగరేణిలో ప్రతి కార్మికుడు తినే ముద్దలో ఏఐటియూసి నాయకుల త్యాగముందని, సంస్థ బతకాలంటే తప్పని సరిగా సింగరేణిలో ఏఐటియూసి గెలవాలన్నారు. పూటకో పార్టీ మారే ఎమ్మెల్యేలు కూడా త్యాగాలతో పుట్టిన సిపిఐ నాయకులను విమర్శించడం తగదన్నారు. కమ్యూనిస్టు పార్టీపై మాట్లాడే అర్హత ఎమ్మెల్యేలకు లేదని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా పేపర్ లీకేజీ సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. మంత్రులకు పేపర్ లీకేజిలో ఎటువంటి సంబంధం ఉండదని వట్టి ప్రచారం మాత్రమేనన్నారు. ఈడి, సిబిఐ లాంటి సంస్థలను కేంద్రం కేవలం ప్రతిపక్షాలను భయపెట్టడానికి వాడుకుంటుందన్నారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖా కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడానికి ఏప్రిలన 14 నుండి మే 14 వరకు గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, సీతారామయ్య, బాలయ్య, వేకల దాసు, రెగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, వీరభద్రయ్య, నళిని, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్, ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి బద్రి శంకర్, నిర్మల్ జిల్లా కార్యదర్శి విలాస్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తంద్ర సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వర స్వామి రూ.50,116 విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా గుడి నిర్మాణం చేస్తున్నామని చెప్పడంతో ఎమ్మెల్యే స్పందించి తన వంతు సహకారంగా రూ.50,116 ఆ గ్రామ గౌడ పెద్దలకు అందజేశారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ ఐక్యతతో గుడి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గుండెపురి గౌడ పెద్దలు తదితరులు ఉన్నారు.

# ధర్మభిక్షం 12వ వర్ధంతి

*చండూరు,26మార్చి,ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు , స్వాతంత్ర్య సమరయోధులు , మాజి పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 12వ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూ త్యాగ పురుషుడు ,ప్రజల మనిషి ధర్మభిక్షం అని అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసిన సందర్భంగా 480మంది అభ్యర్థులపై భారీ మెజార్టీతో గెలిచి,దున్నేవాడిదే భూమి అంటూ పార్లమెంటులో ఎలుగెత్తి చాటారని అన్నారు.వారి త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో





ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, గీత పనివారల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట రమేష్, , గంట నగేష్, బండమీది వెంకన్న, నక్కపోతు ముత్తయ్య, కర్నాటి వెంకటేశం, ఏఐటియుసి మండల అధ్యక్షులు దోటి వెంకన్న, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

### గౌడ సంఘం ఆధ్వర్యంలో:

స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయుధ పోరాట యోధుడు , పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం 12వవర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ధర్మభిక్షం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు,చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మొగుదాల చిన్న దశరథ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## ...నియోజకవర్గంలో జోరుగా వలసలు

*దేవరకొండ,26మార్చి,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని స్థానిక శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ పట్టణానికి చెందిన 50మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని , 100రూపాయలు చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకుని క్రియాశీలక సభ్యత్వం పొందితే మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు భీమా సౌకర్యం వర్తిస్తుందని ఆయన తెలిపారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే బిఆర్ఎస్ అగ్రస్థానంలో ఉందని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని,విద్య,వైద్యం,సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు



అందుతున్నాయని అన్నారు. ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, వేముల రాజు, మహ్మద్ రైస్,ముడవత్ జయప్రకాష్ నారాయణ, ఇలియస్, చిత్రం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



*గరిడేపల్లి మార్చి 26 ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయి ఉన్నారని ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గరిడేపల్లి మండల ంలోని గానుగబండ గ్రామంలో జరిగిన సిపిఐ గ్రామ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి అనేక వ్యయ ప్రయాసలకోర్చి పెట్టుబడులు పెట్టి పంటలు చేతికొచ్చే దశలో ఆకాల వర్షాలకు నష్టపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం నిబంధనల పేరుతో నష ్ట పరిహారం చెల్లించలేమని చెప్పడం రైతాంగాన్ని మోసం చేయడమేనని ఆయన అన్నారు. ఒకవైపు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటిస్తూ మళ్లీ నిబంధనల సాకుగా చూపించడం సరికాదని ఆయన అన్నారు. ప్రభుత ్వం ఇప్పటికైనా నిబంధనలు పక్కకు పెట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార ్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, రైతుసంఘం నాయకులు జొన్నలగడ్డ తిరపయ్య, పోకల ఆంజనేయులు, మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ నబీసాహెబ్, బొమ్మకంటి సోమయ్య, షేక్ పీర్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్యయాత్రకు జన నీరాజనం

*గరిడేపల్లి మార్చి 26 ప్రభాతవార్త*



రాష్ట్రంలో కొనసాగుతున్న జన చైతన్యయాత్ర 10వ రోజు ఆదివారం మండల పరిధిలోని రాయినిగూడెం వద్దకు చేరుకోగా మండల పార్టీ శ్రేణులు, మండలపార్టీ కార్యదర్శి షేక్ యాకూబ్ ఆధ్వర్యంలో కోలాటాలు, డప్పుచప్పుళ్ల నడుమ పూలమాలలతో ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలు నాయకులకు అడుగడుగునా నీరాజనం పలికారు. యాత్ర మండలంలో సుమారు 500 మంది ప్రతినిధులతో కీతవారిగూడెం, అప్పన్నపేట గ్రామాలనుండి మండలకేంద్రానికి చేరుకోగా అక్కడ నుండి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కర్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి బైక్‌ర్యాలీ నిర్వహించారు. బైక్ రా ్యలీ మండలంలోని ఎల్బినగర్ వరకు ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కొలిపాక వంశీకృష్ణ, మండల నాయకులు తుమ్మల సైదయ్య, షేక్ వలీ, దోసపాటి భిక్ష ం,యానాల సోమయ్య, యానాల రాజేష్, అంబటి భిక్షం, మచ్చ వెంకటేశ్వర్లు, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, బొల్లేపల్లి శ్రీనివాస్, దోసపాటి సుధాకర్, నందిపాటి నాగయ్య, వట్టికూటి అంజయ ్య, యాదగిరి, ఎస్‌కె.జానీ, వెంకన్న, సైదులు, అరవింద్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరవరం గ్రామపంచాయితీకి జిల్లాస్థాయిలో ఉత్తమ పంచాయితీ అవార్డు

*హుజూర్‌నగర్ మార్చి 26 ప్రభాతవార్త*



దీన్‌దయాల్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కారాలలో భాగంగా సామాజిక భద్రత అంశంలో జిల్లా స్థాయి జాతీయ ఉత్ ్తమ పంచాయితీగా ఎన్నికైన సందర్భంగా అమరవరం గ్రామ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఉపసర ్పంచ్ దూబ బాలసైదులు, గ్రామ కార్యదర్శి షేక్ సైదు లు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ్ల చేతుల మీదుగా నల్ ్లగొండలో ఆదివారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయడం జరిగిందన్నారు. సామాజిక భద్రత అంశంలో గ్రామ ప్రజలు మరువలేనిదన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాన్నిఅన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు అందరి సహకారంతో ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండివో శాంతకుమారి, ఎంపీవో మౌలానా తదితరులున్నారు.

## మేళ్ళచెరువు సర్పంచ్ శంకరరెడ్డికు ఉత్తమ అవార్డు

*మేళ్ళచెరువు మార్చి 26 ప్రభాతవార్త*



స్థానిక గ్రామపంచాయితీ సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, కార్యదర్శి ఇర్ల నారాయణరెడ్డిలకు ఆదివారం జిల్లాస్థాయిఉత్తమ అవార్డులను జిల్లాకేంద్రం సూర్యాపేటలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మేళ్లచెరువు గ్రామపంచాయితీకి, సర్పంచ్‌కు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు దక్కిన సందర్భంగా ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*దామరచర్ల మార్చి 26 ప్రభాతవార్త*



ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని రా ష్ట్ర విద్యుత్ శాఖ మ ంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణ సతత్ వికాస్ పురస్కారాలలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన వాడపల్లి గ్రామ సర్పంచ్ కొండూటి మాధవి సిద్ధయ్య, పంచాయితీ కార్యదర్శి శేఖర్‌బాబులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధనే ధ్యేయంగా ముందుకు దూసుకుపోతున్న భారాస ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకొని పల్లెలు సర్వతోముఖాభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు భాస్కర్‌రావు, ఎంపిపి ధరావత్ నందిని, జడ్‌పిటిసి ఆంగోతు లలిత, ఎంపిడివో జి.కె.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో తలమడుగు పోలీసు స్టేషన్

## -భయం గుప్పిట్లో ఉద్యోగులు -నూతన భవనానికి నోచుకోని పోలీసు స్టేషన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

రక్షించే రక్షక బటనిలయమే శిథిలావస్థకు మారిన పరిస్థితి తలమడుగు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. దశాబ్దాల కిందట నిర్మించిన భవనం కావడంతో పోలీస్ స్టేషన్‌పై కప్పు





పెచ్చులూడి పడుతోంది. దీంతో ఏ సమయంలో పెచ్చులు ఊడతాయో, ఎప్పుడు పై కప్పు కూలుతోందని అని పోలీసులు తమ ప్రాణాలను అరిచేతులో పెట్టుకొని ఉద్యోగం చేయాల్సి వస్తోందని పోలీసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కూడా వర్షాకాలంలో పోలీసు స్టేషన్ అంతా కూడా వర్షం నీటితో కారుతోంది. దీంతో స్టేషన్‌కు సంబంధించి పలు రికార్డులు కూడా తడిసి ముద్దయిన సందర్భాలు కూడా లేక పోలేదని పోలీసులు చెబుతున్నారు. దాదాపు 30 సంవత్సరాల కిందట తలమడుగు పోలీస్ స్టేష్‌ను నిర్మించగా ఇప్పుడు ఆ పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరుకుంది. పోలీసు స్టేషన్‌ను గత కొన్ని రోజుల కిందట రంగులు వేయడంతో కొంచెం బయట కనబడటానికి మెరుగ్గా కనబడిన పోలీస్ స్టేషన్ లోపల మాత్రం ఎక్కడికక్కడ గోడలు చెర్రలు మాదిరిగా పడుతున్నాయి. పోలీస్ స్టేషన్‌తో పాటు స్టేషన్ పరిసరాల్లో కట్టించిన పోలీసు క్వార్టర్స్ కూడా అస్తవ్యస్తంగా మారాయి. చెత్తా చెదారంతో పాడుబడ్డ బంగ్లాల మాదిరిగా పోలీస్ క్వార్టర్స్ మారాయి. ఈ క్వార్టర్స్‌ను చూసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కాని స్టేబుల్‌లు సైతం అక్కడ నివసించడానికి భయపడే పరిస్థితి నెలకొంది. కానిస్టేబుల్ ప్రతి రోజు ఆదిలాబాద్ నుంచి అప్ అండ్ డౌన్ చేస్తారు. కేవలం ఎస్సై మాత్రమే ఎస్సై క్వార్టర్స్‌లో నివహిస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరా ప్రాంతం కూడా చెత్తాచెదారంతో ముళ్ల కంపలతో ఎంతో సుందరీకృతంగా ఉండే పోలీస్ స్టేషన్ పరిసరాలు ఇక్కడ చూడరాని పరిస్థితికి చేరు వైంది. కానీ ఇంకెవరు కానీ పట్టించు కోకపోవడం వల్లే ఇలా మారిందని పలువురు వాపోతున్నారు. అంతేకాదు పోలీసు క్వార్టర్స్ గత కొన్ని సంవత్సరాలుగా వాటిని కాని స్టేబుళ్ల అక్కడ నివసించ లేక పోవడం వల్ల ముళ్లచెట్లు పనికిరాని చెట్లు చెతా_చెదారంతో అపరిశుభ్రంగా మారి పక్కన పోలీస్ స్టేషన్ పరిధికిఆనుకొని ఉన్న కాలనీలో నివస ి స్తున్నా ఇండ్లల్లోకి పాములు, తేళ్లు పోతున్న సంఘటనలు కూడా చాలా జరిగాయి. శిథిలా వస్థలో చెత్తాచెదారంతో కూరుకపోయిన ఆ క్వార్టర్‌ను తీస్తారో లేదో శుభ్రంగా చేస్తారో తెలియదు కానీ వాటి వల్ల



స్థానిక ప్రజలు మాత్రం ప్రమాదంలో పడే అవకాశాలు కనిపిస్తున్నాయని పక్కన నివసిస్తున్న గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ బిల్డింగ్‌లో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగిస్తారో.. లేదా ప్రజలకు ఏమన్నా జరిగే వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు వేచి చూస్తారో... ఇక చూడాల్సిందే.

# రాహుల్ పై చర్య రాజ్యాంగ విరుద్ధమే

## -కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మద్దెల శ్రీనివాస్



బెల్లంపల్లి, ప్రభాతవార్త

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లోకసభ సభ్యత్వానికి ప్రకటించడం రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు విరుద్ధమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ చర్య ప్రజాస్వామ్య విలువను దిగజారుడుతనాన్ని వెల్లడిస్తున్నదని నేషనల్ ఈస్ట్ కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. ప్రతి పౌరుడు సరైన న్యాయం భావవ్యక్తీకరణ స్వేచ్ఛ సమాన హోదా సమానత్వం పొందే హక్కును రాజ్యాంగం కల్పించింది. రాజ్యాంగ వ్యవస్థలు కల్పించిన వీటిని పరిరక్షించుకోవడానికి మనం అందరం ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. గతంలో వృక్షద్వీపుకు చెందిన తమ పార్టీ ఎంపీ మహమ్మద్ పైసలుకు హత్య కేసులో శిక్ష పడటం దీంతో అతడి పై పార్లమెంట్ నిషేధం విధించడం తర్వాత శిక్షను కేరళ హైకోర్టు కొట్టి వేయడాన్ని అతను గుర్తు చేశారు.

# సంకల్ప సత్యాగ్రహ దీక్షలో బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



రాహుల్ గాంధీకి మద్దతుగా పాదయాత్ర క్యాంప్ వద్ద దీక్షలో పాల్గొన్న సిఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క ఈ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపిన బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి, రాహుల్ గాంధీ పై పార్లమెంట్ అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఆసిఫాబాద్ మండలం బూరిగూడ గ్రామంలోని పాదయాత్ర క్యాంపు వద్ద సంకల్ప దీక్ష చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సంకల్ప దీక్ష ప్రారంభానికి ముందు జాతిపిత మహాత్మగాంధీ, భారతరత్న బాబాసాహెబ్ అంబేడ్కర్, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ చిత్రపటాలకు సిఎల్పీ నేత పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, పీసీసీ జనరల్ సెక్రటరీ సరస్వతీ, పీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్, ఆసిఫాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, టిపిసిసి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి ప్రభాకర్, టిపిసిసి మెంబర్ చిలుముల శంకర్, తొంగల మల్లేష్, డిసిసి మెంబర్ రొడ్డ శారదా, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించండి

## ... ఎమ్మెల్యే ఆత్రం సక్కు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆదేశించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని టీచర్ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు ఎమ్మెల్యే పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 10 మండలాల 242 గ్రామ పంచాయతీలకు 25 కోట్ల ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణ పనులను, ఆసిఫాబాద్ పట్టణ అభివృద్ధికి 15 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు చేపట్టామని, జిల్లా కేంద్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్, మున్సిపల్‌శాఖ మాత్యులు కేటిఆర్ మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తన నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో స్థానిక ప్రజా ప్రతినిదులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిసార్ హైమద్, బండి సాయి, అధికారులు,పీఆర్ జేఈ రామ్‌కిరణ్ ఉన్నారు.

# గెలుపు ఓటమిలు సమానంగా భావించాలి

వాంకిడి ,ప్రభాతవార్త :



క్రీడాకారుల జయ అపజయాలను సానుకూల దృక్పథంతో భావించాలని, క్రీడల ద్వారా శారీక ఉల్లాసంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. వాంకిడి మండలం లోని ఘాట్ జన్గవ్ గ్రామంలో మాలీ సంక్షేమ సంఘం యూత్ ఆద్వరనంయలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లోను పాల్గొని దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సెండె రాజ్‌కుమార్, బెంబారా సర్పంచ్ భాగ్య శ్రీ, అన్నారావు, మాజీ ఎంపిటిసి సోమేశ్వర్, మాలీ సంక్షేమ సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సెండే వాసు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ వార్డు నెం.3 కౌన్సిలర్ కనుకుంట్ల శివప్రసాద్ తల్లి మృతిచెందడంతో ఆదివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కౌన్సిలర్ ఇంటికి వెళ్లి అతని తల్లి భౌతికదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కోనేరుచారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు కోనేరు వంశీ, ఆయా వార్డులు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కోనేరు యువసేన సభ్యులు ఉన్నారు.

# అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని అడెల్లి శ్రీ మహాపోచమ్మ అమ్మవారిని నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.కర్ణ కుమార్ పద్మజ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందు సన్మానం చేసి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త పురుషోత్తం రావు, సీనియర్ అసిస్టెంట్ రమణరావు,భుచ్చన్న, నర్సయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కౌటాల,ప్రభాతవార్త :



మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త చెంద్రి పుండలిక్ మృతిచెందడంతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదివారం అతని ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మీకు అండగా నున్నానని భరోసా ఇచ్చారు. ఆయన చేసిన సేవలను పలువురితో పంచుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్, బీఆర్ఎస్ మధుకర్, తదితరులు ఉన్నారు.

# గోశాల నిర్మాణానికి మంత్రి భూమిపూజ

నిర్మల్ రూరల్ ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని గండిరామన్న దత్తసాయి మందిరం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న గోశాల నిర్మాణానికి ఆదివారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి భూమిపూజ చేశారు. గండిరామన్న ప్రాంతం అంతా ఆధ్యాత్మికంగా తయారవుతోందని, గోవును పూజించినంత పుణ్యం ఎక్కడా లేదని మన పురాతన కాలం నుంచి ఉదని, ఈ గోశాలను లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి సోదరులు మత సొంత నిధులతో నిర్మించడం అభినందనీయమని అన్నారు.